

రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి

మాట్లాడుతున్న కలెక్టర్

నెల్లూరు :జిల్లాలో చుక్కల భూములు, అసైన్‌మెంట్ భూముల కేటాయింపు, రీ సర్వే మొదలైన రెవెన్యూ అంశాలపై పత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి కలెక్టర్ ఎం. హరి నారాయణన్‌ను ఆదేశిం చారు. గురువారం సిఎస్ అన్ని జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుంచి వర్చువల్ గా సమా వేశమై చుక్కల భూములు, అసైన్మెంట్ భూముల పంపిణీ, రీసర్వే, జగనన్న ఇళ్ల నిర్మాణాలు, పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన తదితర అంశాల పురోగతి, చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. జిల్లాల్లో చుక్కల భూములు, అసైన్మెంట్ భూముల పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పూర్తి చేయాలన్నారు. పరిశ్రమల శాఖ జిఎం సుధాకర్, డ్వామా పిడీ వెంకట్రావు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఎడి హనుమాన్ ప్రసాద్, డిఎంహెచ్వో పెంచలయ్య, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రంగవల ప్రసాద్, హౌసింగ్ పీడీ నాగరాజు ఉన్నారు.

కందుకూరు వైసిపి టికెట్

'వంకి' కుటుంబానికి..

ఎంఎల్ఎ 'మానుగుంట' తిరుగుబావుటా..?

సిఎం జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరిన వంకి పెంచలయ్య

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు నియోజకవర్గం వైసిపి టికెట్ వంకి పెంచలయ్య యాదవ్ కుటుంబానికి దాదాపు ఖరారైంది. గూడూరులో ఆదిశంకర ఇంజినీరింగ్ కళాశాల నిర్వహిస్తున్న వెంకీ పెంచల య్యకు పలు వ్యాపారాలు ఉన్నాయి. పెంచలయ్య తన కుమార్తెలైన ఐశ్వర్య, అరవిందలతో కలిసి గురువారం తాడేపల్లి లోని పార్టీ అధినేత సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు. పార్టీ కండువా కప్పి వంకి పెంచలయ్యను పార్టీలోకి ఆహ్వానించారు. ఆ సమయంలో కందుకూరు ఎంఎల్ఎ మాను గుంట మహీధర్ రెడ్డి అక్కడే ఉన్నారు. మహీధర్ రెడ్డి తో మాట్లాడిన తర్వాతనే పెంచలయ్య కుటుంబాన్ని జగన్మోహన్‌రెడ్డి వైసిపిలో చేర్చుకున్నారనే ప్రచారం జరుగుతోంది. ఈ విషయమై వెంకి పెంచలయ్యను ప్రజాశక్తి ఫోన్‌లో సంప్రదించగా తాను గానీ.. తన కుమార్తెలో ఒకరిని గాని కందుకూరు నుంచి అసెంబ్లీకి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని పెంచలయ్య చెప్పారు. ప్రథమ ప్రాదాన్యతగా తానే పోటీలో ఉంటానన్నారు. పెంచలయ్య పెద్ద కుమార్తె అరవింద భర్త చెన్నైలో న్యాయవాది. భర్త కుటుంబీకులు కనిగిరి నియోజకవర్గం లోని పామూరు ప్రాంతానికి చెందినవారు. ముగ్గురు కుమార్తెలలో ఐశ్వర్య డాక్టర్. ఆమెకు ఇంకా వివాహం కాలేదు. బెంగళూరులో డాక్టర్‌గా ప్రాక్టీస్ చేస్తున్నారు. తండ్రి కూతుర్లలో జగన్మోహన్ రెడ్డి ఎవరిని ఎన్నికల బరిలోకి దింపుతారో అనే విషయం అటు ఉంచితే ఈ పరిణామంతో మహీధర్ రెడ్డి ఆగ్రుడయ్యాడు. విజయవాడ నుంచి నేరుగా గురువారం రామాయపట్నం పోర్టు నిర్మిస్తున్న స్థలం వద్దకు వెళ్లారు. పోర్టు గేటు వద్ద నాలుగు రోజులుగా రాత్రిం బవళ్లు ధర్నా చేస్తున్న కర్లపాలెం మత్స్యకారులను కలిశారు. మత్స్యకారులకు సంఘీభావం ప్రకటించారు. పోర్టు గేటు వద్దకు మత్స్యకారులను తీసుకువెళ్లారు. ఆందోళనకారులు గేట్లు మూసివేశారు. కర్లపాలెం మత్స్య కారులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించి నష్టపరిహారం అందించాలని మహీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. మత్స్యకారుల డిమాండ్ నెరవేరేవరకు తాను ప్రతిరోజు ఇక్కడే ఉంటానని మహీధర్‌రెడ్డి స్పష్టం చేశారు. అక్కడ నుంచి ఎంఎల్ఎ పోర్టు నిర్మాణ సంస్థ చైర్మన్ ప్రతాపరెడ్డితో ఫోన్లో మాట్లాడారు. రామాయపట్నం పోర్టు ఏర్పడడం వల్ల గుడ్లూరు మండలంలోని ఆవులు వారి పాలెం, మొండి వారి పాలెం, కర్లపాలెం నిర్వాసిత గ్రామాలు కానున్నాయి. అధికారులు ఇప్పటికే ఆవులు వారి పాలెం, మొండి వారి పాలెం గ్రామాలను అక్కడి నుంచి ఖాళీ చేయించారు. ఆ రెండు గ్రామాల నిర్వాసితుల కు ఇల్లు నిర్మిస్తున్నారు. నిర్వాసితులకు నష్టపరిహారం కూడా అందించారు. కానీ కర్లపాలెం మత్స్యకారులకు ఇంకా నివేశన స్థలాలు కేటాయించలేదు. తెట్టు –రామయ పట్నం రోడ్డు పక్కన ఉన్న స్థలాన్ని ప్రభుత్వం ప్రతిపాదించగా అది కోర్టు చిక్కుల్లో చిక్కుకుంది. గురువారం జరిగిన రాజకీయ పరిణామాలతో నియోజకవర్గంలో తీవ్ర రాజకీయ కలకలం రేగింది. దాదాపు నెలరోజులుగా కందుకూరు నియోజకవర్గాన్ని వైసిపి అధిష్టానం ఈసారి మహీధర్ రెడ్డి లేదని, యాదవ సామాజిక వర్గానికి కేటాయించిచాలని ప్రచారం సాగుతున్న విషయం తెలిసిందే. మొదట్లో కనిగిరి ఎంఎల్ఎ బుర్రా మధుసూదన్ యాదవ్ పేరు అధిష్టానం ఈ నియోజకవర్గానికి ప్రతిపా దించింది. బుర్రా అందుకు అంగీకరించకపోవడంతో ఇప్పుడు వంకి పెంచలయ్య కుటుంబాన్ని అధిష్టానం రంగంలోకి దించింది. ఈ రాజకీయ పరిణామాలు ఎటు దారి తీస్తాయో వేచి చూడాలి.

ఆటల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు సిద్ధార్థ ఉన్నత విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఓగూరు సిద్ధార్థ రెండె బ్రాంచ్‌ల్లో స్పోర్ట్స్ ఈవెంట్స్‌ను సిద్ధార్థ విద్యాసంస్థల కరస్పాండెంట్ జి రామారావు గురువారం ప్రారంభించారు. ఈవెంట్స్‌లో విద్యార్థులు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్ మరికొన్ని క్రీడా పోటీలు ఈనెల 8 నుంచి 10వ తేదీ వరకు వివిధ పోటీలు నిర్వహిస్తారు. చివరిగా 10వ తేదీన ఫైనల్ పోటీలు నిర్వహించి తదుపరి గెలుపొంది నటువంటి టీములకు బహుమతి ప్రదానం జరగనుంది.

15 రోజుల్లో మార్పు రాకపోతే తీవ్ర ఉద్యమం

పోర్టులో అఖిల పక్ష నేతలు

పోర్టు సిఇఒకు వినతిపత్రం అందజేస్తున్న అఖిలపక్షం నేతలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కంటైనర్ టెర్మినల్ తరలింపును 15రోజుల్లో ఆపకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, బిజెపి, జనసేన నేతలు పోర్టును సందర్శించి సిఇఒ జిజెరావును కలిశారు. సర్వేపల్లి ఎంఎల్ఎ కాకాణి గోవర్ధన్‌రెడ్డి బెదిరింపులకు భయపడి కంటైనర్ టెర్మినల్‌ను తమిళనాడుకు తరలించడం మంచిదికాదన్నారు. వెజల్స్‌కు సంబంధించి ఫిబ్రవరిలో షెడ్యూల్ ఇవ్వమంటే ఇప్పటి వరకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కృష్ణపట్నం పోర్టు ఆధారిత ప్రాజెక్టుల కోసం 16వేల ఎకరాలతో సెజ్ ఏర్పాటు చేశారన్నారు. రైతుల త్యాగాలను గుర్తించకుండా పోర్టును వినాశనం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు 10వేల మంది ఉద్యోగం, ఉపాధి కోల్పోతున్నారన్నారు. మంత్రిగాను, ప్రతిపక్షనేతగాను తాను ఏ రోజూ పోర్టుకు రాలేదన్నారు. ఈ రోజు రావాల్సి వచ్చిందన్నారు. కంటైనర్ యార్డు ప్రారంభం ఐరన్‌ఓర్ డంప్‌గా మార్చుతున్నారన్నారు. కంటైనర్ టెర్మినల్ విషయంలో న్యాయం చేయకపోతే తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి, బిజెపి అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి రవిశంకర్, జనసేన నాయకులు సురేష్ నాయుడు, మాజీ ఎంఎల్ఎలు కురుగొండ్ల రామకృష్ణ, పాశం సునీల్‌కుమార్, బొమ్మి సురేంద్ర, జెన్ని రమణయ్య పాల్గొన్నారు.

25వేల పోస్టుల భర్తీకి

మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలి

డివైఎఫ్ఐ డిమాండ్

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం 25 వేల పోస్టుల భర్తీ కోసం మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని విఆర్‌సి సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకూ నిరుద్యోగ యువతతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కలెక్టర్ ఎం. హరినారాయణన్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.వి. రమణ జిల్లా అధ్యక్షుడు బి.పి నరసింహులు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లుగా అదిగో డీఎస్సీ ,ఇదిగో డీఎస్సీ అంటూ కాలయాపన చేసిందన్నారు. రాష్ట్రంలో 1.88లక్షల ఉపాధ్యాయులు ఉండాల్సిన చోట కేవలం 1. 69లక్షలు మాత్రమే ఉన్నారని దాదాపు 18,520 ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ నెల చివరినాటికి మరో 5వేల మంది ఉపాధ్యాయులు రిటైర్డు అవుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం చెబుతున్న లెక్కలను అనుసరించి 40 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. విద్యా సంస్కరణల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఒ 117 ను అనుసరించి మరో 10 వేల ఉపాధ్యాయ పోస్టులను రద్దు చేసిందన్నారు. తెలుగ ుమీడియం రద్దు చేసి 15 వేల ఉపాధ్యాయ పోస్టులను రద్దు చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏకోపాధ్యాయ పాఠశాలలు దాదాపుగా 9 వేలు ఉన్నాయని, రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 2 వేల పాఠశాలలు మూత పడ్డాయన్నారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ప్రకటించి నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశం కల్పిస్తామని ఎన్నికల ప్రచార సభల్లో ఆర్భాటంగా హామీలు చేసి అధికారంలోకి వచ్చిన అనంతరం వాటిని విస్మరించారన్నారు. ఎన్నికలు సమీపిస్తుంగా యువతను ఆకర్షిం చేందుకు నామమాత్రంగా డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయడం దారుణమన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రకటించాలని ,లేని పక్షంలో కార్యక్రమం ఉధృతం చేస్తామన్నారు. డివైఎఫ్ఐ నాయకులు , ఎస్ఎఫ్ఐ నాయకులు, నిరుద్యోగులు ఉన్నారు.

ఆందోళన చేస్తున్న మత్స్యకారులు

కొనసాగుతున్న మత్స్యకారుల ఆందోళన

ప్రజాశక్తి - గుడ్లూరు : కర్లపాలెం నిర్వాసితుల సమస్యలను పరిష్కరిం చాలని కోరుతూ జరుగుతున్న ఆందోళన నాలుగో రోజుకు చేరింది. రామాయ పట్నం పోర్టు దగ్గర శిబిరం ఏర్పాటు చేసు కొని, వాహనాల రాకపోకలను అడ్డు కుంటున్నారు. పోర్టు లోపల పనులను ఆపివేశారు. కర్లపాలెం నిర్వాసితుల సంక్షేమ సంఘం తరపున ఈ ఆందోళన జరుగుతోంది. మహిళలు ఎన్ శ్యామల, చాపల సుజాత నెల్లూరు దుర్గ, నాయుడు నిర్మల, చాపల వెంకటేశ్వర మ్మ మాట్లాడుతూ పోర్టు నిర్మాణానికి, తమ భూములు, ఇళు ఇచ్చి సర్వశ్వం కోల్పో యామ న్నారు. చాపల రమణయ్య బాలాజీ వెంకట్ మీరయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడారు. 4 రోజుల నుంచి ఆందోళన చేస్తున్నారు. అధికారులు స్పందించకపోవడంపై ప్రశ్నించారు. 2024 సంవత్సరం ఆధారంగా 18 ఏళ్లు నిండిన వారికి ప్యాకేజీ ఇవ్వాలని, కరువు భత్యం 5సంవత్స రాలు పాటు, రోజు కూలి 700/రూపాయలు లెక్కన ఇ వ్వాలనీ, ప్రతి కుటుంబానికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పొగాకు పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు : పొగాకు బోర్డు ప్రాంతీయ అధికారి ఎం లక్ష్మణరావు కందుకూరు 26, 27 వ వేలం కేంద్రం ఆధ్వర్యంలో త పొగాకు కంపెనీ ప్రతినిధులతో ఏర్పడిన రైతు క్షేత్ర మిత్ర బృందం కోవూరు , పందలపాడు, సామీర్ పాలెం, మోపాడు గ్రామాలలోని పొగాకు తోటలను, క్యూరింగ్ బ్యార్‌లను పరిశీలించారు. పొగాకు రైతులను కలుసుకొని వారి సమస్యలు తెలుసుకొని తగు సూచనలు చేశారు. వేలం నిర్వహణాదికారులు చైన్ రామ్ మీనా , రాజగోపాల్ , సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ జే తులసి , ఐటీసీ మేనేజర్ జి వెంకటేష్ , జీ పి ఐ మేనేజర్ ఉన్నం శ్రీనివాస్ , అలివెన్సి కంపెనీ మేనేజర్ ఎన్ వెంకటేశ్వర్లు పొగాకు బోర్డు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రమాదాలు నివారించాలి

ప్రజాశక్తి-గుడ్లూరు : ప్రమాదాలు జరగకుండా నిబంధనలు అతిక్రమించకుండా వాహనాలు నడపాలని మోటారు వెహికల్ కందుకూరు బ్రేక్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ రఫీ వాహన శోధకులకు సూచించారు. రహదారి భద్రత వారోత్సవాల దినోత్సవం సందర్భంగా గుడ్లూరు పోలీస్టేషన్ ఆవరణంలో వాహన శోధకలతో గురువారం అవగాహన సదస్సు జరిగింది. ఆటో యూనియన్ వర్కర్స్ సిఐటియు అధ్యక్షులు కే వెంకయ్య ,సీఐ సుబ్బారావు, ఎస్ఐ లక్ష్మణ రావు ఉన్నారు..

కాంట్రాక్టు విద్యుత్ కార్మికులందరినీ

విద్యుత్ సంస్థలో విలీనం చేసుకోవాలి

యుఇఇయు నాయకులు డి.సూరిబాబు

మాట్లాడుతున్న సూరిబాబు

ప్రజాశక్తి-నెల్లూరు : విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు వర్కర్లందరినీ సంస్థలో విలీనం చేయాలని యుఇఇయు రాష్ట్ర అధ్యక్షులు డి.సూరిబాబు డిమాండ్ చేశారు. గురువారం విద్యుత్తు భవన్ ఎదుట జిల్లాలో రాష్ట్ర స్ట్రగుల్ కమిటీ పిలుపులో భాగంగా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి యుఇఇయు రాష్ట్ర అధ్యక్షులు దుగ్గిరాల సూరిబాబు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో వాచ్ మెన్‌గా చేస్తూ షిఫ్ట్ ఆపరేటర్ అయిన నూతనంగా చేరిన షిఫ్ట్ ఆపరేటర్లు కు పాత అపరేటర్లతో సమానంగా వేతనాలు చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసు కోవాలన్నారు. మీటర్ రీడర్స్ కు కనీస వేతనం అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ,పిసురేటు కార్మికులు అయిన బిల్ కలెక్షన్ ఏజంట్లకు,ఎస్‌పిఎం కార్మికులకు,స్టార్ హమాలిస్ కు కనీస వేతనం అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన అవసర ముంద న్నారు. అర్హత కలిగిన కార్మికులకు అన్ స్కిల్డ్ నుంచి స్కిల్డ్‌కు స్కిల్డ్ నుంచి హై స్కిల్డ్ గా గుర్తించాలని, జెన్ కో ప్లాంట్స్ లో పనిచేస్తున్న వారికి పర్మినెంట్ గేట్ పాస్ లు అందజే యాలన్నారు. కారుణ్య నియామకాలు చేపట్టాలని, రెగ్యులర్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని,పెండింగులో ఉన్న డిఎ అరియర్స్ వెంటనే చెలించాలని, రెగ్యులర్ ఉద్యోగులు పనిచేస్తున్న సబ్ స్టేషన్లు మానింగ్ కు ఇవ్వరాదన్నారు. ఈఆర్‌ఓ కార్యాలయాలను కొనసాగించాలని,ఉద్యోగులకు ఒకటవ తేదీనే వేతనాలు చెలించాలన్నారు. జెఎల్ఎం జి–2 లకు ప్రొబిషన్ డిక్లర్ చేసి రెగ్యులర్ ఉద్యోగులకు వర్తించే అన్ని సదుపాయాలు వారికి వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.వి.వి ప్రసాద్ , యుఈఈయు జిల్లా ప్రధాన కార్యదర్శి జకిర్ హుసేన్,జిల్లా కోశాధికారి పెంచాల ప్రసాద్, నగర అధ్యక్షులు హరినారాయన ప్రధాన కార్యదర్శి నాగయ్య, ఆత్మకూరు డివిజన్ అధ్యక్షులు విజయరామిరెడ్డి, జిల్లా నాయకులు ఈటె కొండయ్య,మజహార్ నజీర్,రవి, రామయ్య, మహేష్, గిరి,కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ సుమన్,నగర డివిజన్ అధ్యక్షులు సునీల్, ప్రధాన కార్యదర్శి ఆరిఫ్,నాయుడు పేట డివిజన్ ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం, జిల్లా నాయకులు సునీల్, మౌలా, అబ్దుల్,విజయ్ మహేంద్ర పాల్గొన్నారు.

జాకీర్ హుస్సేన్‌కు ఘన నివాళి

జాకీర్ హుస్సేన్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

భారతదేశ 3వ రాష్ట్రపతిగా పనిచేసిన డాక్టర్ జాకీర్ హుస్సేన్ 127వ జయంతి సందర్భంగా నగరంలోని వెంకటేశ్వరపురం లో ఉన్న ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఆవాజ్, సిఐటియు, ఎస్ఎఫ్ఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ డాక్టర్ జాకీర్ హుస్సేన్ 3వ రాష్ట్రపతి గా పని చేసి భారత రత్న అందుకున్న గొప్పవిద్యావేత్త అని అటువంటి మేధావుని చరిత్ర ప్రతి ఒక్కరూ తప్పకుండా తెలుసుకోవాలన్నారు. డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఆయన జీవితమంతా ప్రజా సేవకు అంకితం ఇచ్చారని గాంధీ గారితో కలిసి లౌకిక భావాలు పెంపొందేందుకు కషి చేశారని స్వతంత్ర పోరాటంలో అలుపెరుగని పోరాటం చేశారన్నారు. డాక్టర్ జాకీర్ హుస్సేన్ జయంతి కార్యక్రమం జిల్లా, కార్పొరేషన్ అధికారులు స్పందించక పోవడం శోచనీయమన్నారు. భారతరత్న పొందిన వ్యక్తి మూడో రాష్ట్రపతిగా పని నా డాక్టర్ జాకీర్ హుస్సేన్ జయంతిని జిల్లా కార్పొరేషన్ అధికారులు కనీసం మాల కూడా వేయకపోవడం అనేది చాలా శోచనీయమన్నారు. రాబోయే రోజుల్లో నైనా ప్రభుత్వ అధికారులు స్పందించి డాక్టర్ జాకీర్ హుస్సేన్ జయంతి వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా చేయాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ డిమాండ్ చేశారు. ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ చాన్ బాషా, సయ్యద్ రవూఫ్, షేక్ రియాజ్, సిఐటియు నాయకులు కత్తి శ్రీనివాసులు, మూలం ప్రసాద్, వెంకటేశ్వర్లు, దస్తగిరి, బాబు, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు : టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నడుస్తున్న ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలో ఇప్పటికే రెండు బ్యాచ్‌లలో 120 మందికి శిక్షణ ఇచ్చారు. తాజాగా 3వ బ్యాచ్‌లో మరో 120 మందికి శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని గురువారం టిడిపి కార్యాలయ ఆవరణంలో ఇంటూరి నాగేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇదివరకే రెండు బ్యాచ్‌లలో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లతోపాటు ఉచితంగా కుట్టు మిషన్లు అందజేశామని చెప్పారు. గతంలో ఒక్కొక్క బ్యాచ్‌లో 60 మందిని ఎంపిక చేయగా వారికి రెండు షిఫ్ట్‌లలో శిక్షణ ఇచ్చామన్నారు. 3వ బ్యాచ్‌లో శిక్షణ కోసం ఎక్కువమంది దరఖాస్తు చేసుకోగా, వారిలో 120 మందిని ఎంపిక చేసి మూడు షిఫ్ట్‌లలో శిక్షణ ఇవ్వబోతున్నట్లు చెప్పారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, రాష్ట్ర ముస్లిం మైనారిటీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు ఉన్నారు.

ఎపిపిఎస్‌సి కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న ఎంఎల్‌సిలు

గ్రూప్- 2 పరీక్ష ప్రిపరేషన్‌కు సమయం పెంచాలి

ప్రజాశక్తి-కందుకూరు : గ్రూప్ –2 పోటీ పరీక్షలకు ఉద్యోగార్థులకు తగినంత సమయం ఇవ్వాలని టిడిపి ఎంఎల్‌సిలు డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ , వేపాడ చిరంజీవి, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు వారు ఎపిపిఎస్‌సి కార్యాలయంలో పోటీ పరీక్షల సన్నద్ధకి తగిన సమయం ఇవ్వాలని గురువారం వినతిపత్రం అందజేశారు. ఇటీవల విడుదల చేసిన గ్రూప్ –2 ఉద్యోగ నోటిఫికేషన్‌కు సంబంధించి తగిన సమయం ఇవ్వకపోవడంతో ఉద్యోగార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గత ఐదేళ్లుగా నోటిఫికేషన్లు లేకపోవడం తో నిరుద్యోగ యువత జీవనోపాధి కోసం వివిధ ప్రయివేటు కంపెనీలలో ఉపాధి పొందాల్సి వచ్చిందన్నారు. చిరుద్యోగులు అయిన టీచర్లు ,సచివాలయ ఉద్యోగులు తీరవ పని ఒత్తిడి కారణంగా ప్రిపేర్ కాలేకపోతున్నారన్నారు. గతంలో నోటిఫికేషన్ ఇచ్చాక కనీసం నాలుగు నెలల సమయం ఇచ్చేవారన్నారు. ప్రస్తుతం కొద్ది సమయం ఇవ్వడంతో సుమారు ఐదు లక్షల మంది నిరుద్యోగులు చాలా నష్టపోయే అవకాశముందని ఆందోళన వెలబుచ్చారు. కమిషన్ స్పందించి కనీసం 40 రోజులు వాయిదా వేసి ప్రిపరేషన్‌కు తగినంత సమయం ఇవ్వాలని కోరారు.

మెరుగైన వైద్య సేవలు

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ :నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా ఆధునిక టెక్నాలజీతో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ విభాగం ద్వారా మెరుగైన పౌరసేవలు అందించవచ్చని మేయర్ స్రవంతి జయవర్ధన్ పేర్కొన్నారు. కంట్రోల్ సెంటర్లోని వివిధ విభాగాలను గురువారం ఆమె వాటి పనితీరును పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోనే అతిపెద్ద కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని నెల్లూరు నగర పాలక సంస్థ ప్రాంగణంలో 8.5 కోట్ల రూపాయలతో నిర్మించినట్లు తెలిపారు. నూతన కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటుతో ప్రజల వద్ద నుంచి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా ద్వారా వచ్చే ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించి వాటిని మానిటరింగ్ చేయడం జరుగుతుందన్నారు. నగర వ్యాప్తంగా మెరుగైన పారిశుధ్య సేవలు అందించడం సాధ్యమవుతుందని, పారిశుధ్య నిర్వహణ పనులను నిరంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచే పర్యవేక్షించే సాంకేతికత పరిజ్ఞానం పొందుపరిచారన్నారు. ఆమె వెంట 41వ డివిజన్ కార్పొరేటర్ కె విజయలక్ష్మి ,35వ డివిజన్ కార్పొరేటర్ యాకసిరి వాసంతి , కో–ఆప్షన్ మెంబర్ మొబీన, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



యూనాని మందులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-గుడ్లూరు :యునాని వైద్య కేంద్రం నుంచి ఉచితంగా లభించే మందులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని యునాని వైద్య కేంద్రం డాక్టరు విమల ప్రియదర్శిని అన్నారు. అరకంటపాడు గ్రామంలో గురువారం అవగాహన జరిగింది.దగ్గు, ఆయాసం గ్యాస్ ట్రబులు జ్వరం కీళ్ల నొప్పులు తదితర వ్యాధులకి గుడ్లూరు వైద్య ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈనాని వైద్య కేంద్రం నుంచి ప్రతి ఒక్కరు ఉచితంగా పొందవచ్చని తెలిపారు. వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులకు నిరసనగా ధర్నా

కావలి రూరల్‌లో ధర్నా చేస్తున్న ఆశాలు, అధ్యక్ష క్యాదర్శులు

ప్రజాశక్తి-అనంతసాగరం

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం కోసం విజయవాడలో జరుగు మహాధర్నాను నిర్వీర్యం చేయాలనే దురుద్దేశంతో పోలీసులు ఆశా వర్కర్ల కు నోటీసులు ఇచ్చి అక్రమ అరెస్టులు చేయడాన్ని సిఐటియు మండల కార్యదర్శి షేక్ అన్వర్ బాషా ఖండించారు.ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఆ యూనియన్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా పాల్గొని మాట్లాడుతూ కనీస వేతనం, బీమా సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఆశ వర్కర్లు విజయవాడలో జరిగే మహాధర్నా కు వెళుతున్న వారిని అక్రమ అరెస్టులు చేయడం దారుణం అన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, ప్రభుత్వం ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించే మార్గం చూడాలి తప్ప అరెస్టులు చేయడం ప్రభుత్వం చేతకానితనానికి నిదర్శనమన్నారు.వైసీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఆశా వర్కర్లపై విపరీతమైన పని భారం పెరిగిందని, రూ 10ల వేతనంతో 24 గంటలు వెట్టి చాకిరి చేయిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆశ వర్కర్లకు కూడా వర్తింప చేయాలన్నారు.కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ప్రమీల, ధనమ్మ, వసంత, సాబిర, కమలమ్మ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి రూరల్

రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విజయవాడ లో తలపెట్టిన మహా ధర్నాకు బయలుదేరిన ఆశా వర్కర్లను గృహ నిర్బంధం చేయడం, బైండోవర్ కేసులు పెడతామని బెదిరించడం, విజయవాడకు వెళుతున్న వర్కర్లను అర్ధరాత్రి అక్రమ అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నట్లు ఆశా వర్కర్స్ యూనియన్ నెల్లూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విజయలక్ష్మి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ తెలిపారు.ఏడవ తేదీ అర్ధరాత్రి ఆర్టీసీ బస్సులో తిరుపతి, నెల్లూరు జిల్లాల నుంచి విజయవాడ కు వెళ్తున్న 25 మంది ఆశ వర్కర్లను మండల పరిధిలోని ముసునూరు టోల్ ప్లాజా వద్ద కావలి రూరల్ సిఐ శ్రీనివాసరావు వారి సిబ్బందితో అరెస్ట్ చేసి కావలి రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా రూరల్ పోలీస్ స్టేషన్ ల్లో ఉన్న ఆశ వర్కర్లను కావలి సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, మాల్యాద్రి, స్టేషన్ కి వెళ్లి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ప్రజాస్వామ్యం ఉందా అని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక హక్కుల సాధనకు పోరాడుతున్న ఆశలను నిర్బంధాల ద్వారా ఆపలేరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ సునీతమ్మ, కె. సుగుణమ్మ, సిహెచ్ విజయమ్మ, అనురాధ, టి పద్మ, ప్రశాంతి, సలోమి, తిరుపతి జిల్లా, ఉపాధ్యక్షురాలు ఉష, జిల్లా సహాయ కార్యదర్శి జానకి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

అనంతసాగరంలో వినతిపత్రం సమర్పిస్తున్న ఆశాలు

మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలె వెంగయ్య

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

ప్రజాశక్తి-మర్రిపాడు

పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూల వెంగయ్య డిమాండ్ చేశారు. మండలంలోని డీసిపల్లి పొగాకు బోర్డులో వేలం నిర్వహణాదికారి రాజశేఖర్ ఆధ్వర్యంలో గురువారం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బోర్డు రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలివెంగయ్య పాల్గొని మాట్లాడారు. రైతులు పండించిన పొగాకుకు గిట్టుబాటు ధర తగ్గకుండా అమ్మకాలు జరపాలని అధికారులను కోరారు. మార్చి 10లోపు పొగాకు వేలం ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఏడాది సరైన సమయంలో వర్షాలు లేక ఆలస్యంగా పొగ నాట్లు వేశారని, మొక్కలు చనిపోకుండా రాత్రి పగలు తేడా లేకుండా రైతులు నీళ్ల కడుతూ చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బోర్డు అధికారులకు తెలిపారు.రైతులు పంటకు అధిక ఖర్చులు అయ్యాయని సగటు ధర రూ.25వేలకు తగ్గకుండా చూడాలన్నారు.పొగాకు కొనుగోలు దారులు రైతులు పడుతున్న కష్టాలను చూసి మెరుగైన ధరలు కల్పించి రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నరసప్పనాయుడు, బోర్డు సిబ్బంది. రైతులు పాల్గొన్నారు.

ఎంఎస్‌ఆర్‌లో క్యాంపస్ సెలక్షన్లు

ప్రజాశక్తి-కావలి

స్థానిక ఎం.ఎస్.ఆర్. డిగ్రీ కళాశాలలో శుక్రవారం చెన్నయ్ బేస్డ్ కంప్యూటర్స్ ఇ.ఓ.ఎస్. గ్లోబల్ కంపెనీ ద్వారా 2019-2024 మధ్యకాలంలో చదివిన విద్యార్థులకు అఫ్ లైన్ /ఆన్ లైన్ క్యాంపస్ ప్లేస్ మెంట్లు జరుగుతున్నవి.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా ల్సిందిగా కాలేజీ కరెస్పాండంట్ జి. రాజ్ కుమార్ చౌదరి, ప్రిన్సిపల్ టి. ఉమ తెలిపారు. ప్లేసెమెంట్స్‌కు వచ్చేవారు వారి రెస్యూమ్ వెంట తెచ్చుకోవాలని కోరారు.

ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

'పసుపులేటి' ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గంలో పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ సతీమణి పసుపులేటి సుగుణమ్మ పర్యటన విస్తృతంగా జరుగుతోంది. సుధాకరన్న మాట - ఇంటింటికి సుగుణమ్మ బాట కార్యక్రమం గురువారం రెండవ వార్డులోని ఇస్లాంపేటలో ఈ కార్యక్రమం కొనసాగింది. ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అడుగడుగునా సుగుణమ్మకు ఘన స్వాగతం పలికారు. స్థానికులు. ప్రతి ఇంటికి సుగుణమ్మ వెళ్తూ... ప్రజలతో మమేకమవుతూ... వచ్చే ఎన్నికల్లో తమకు సహకరించాలని కోరుతూ... ముందుకు సాగారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కావలి నియోజకవర్గ అభివద్ధే లక్ష్యంగా తాము అహర్నిశలు పనిచేస్తున్నామన్నారు. కావలిని కనకపట్నంగా మార్చుకోవడానికి ప్రతి ఒక్కరీ సహకారం కావాలని కోరారు. తొలి నుంచి తాము పుట్టిన నేల కావలి నియోజకవర్గం అభివృద్ధి కోసం నిస్వార్థంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ... గ్రామ గ్రామాన అభివృద్ధి చేపడుతూ ముందుకు వెళు తున్నామని తెలిపారు. తమను ఆదరిస్తున్న ప్రజలకు ధన్యవాదాలు చెప్పారు.

మాట్లాడుతున్న నాయకులు

పార్టీ బలోపేతానికి కృషి

ప్రజాశక్తి-కావలి

రాష్ట్రంలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిలారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ బలపడుతుందని జరగబోవు ఎన్నికల్లో కూడా గణనీయమైన సీట్లు సాధించి తీరుతామని కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ ప్రముఖ న్యాయవాది చింతాల వెంకట్రావు ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక జర్నలిస్టు క్లబ్‌లో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చింతాల వెంకట్రావు, పి సి సి రాష్ట్ర అధికార ప్రతినిధి లేళ్లపల్లి సురేష్ బాబులు కలిసి, ఇటీవల కావలి నియోజకవర్గంలో నూతనంగా పదవులు పొందిన జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల శెట్టి వాసు, కావలి పట్టణ అధ్యక్షులు పొదలకూరు కళ్యాణ్ ,పట్టణ మహిళా అధ్యక్షురాలు మానసలకు నియామక పత్రాలు అందజేసి వారిని అభినందించారు. అనంతరం అధికారప్రతినిధి ఎల్.సురేష్ బాబు మాట్లాడుతూ మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్నా, విద్యార్థులకు ఉద్యోగాలు రావాలన్నా, సామాన్యులు స్వేచ్ఛగా జీవించాలన్నా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. అప్పుడే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. పార్టీకి అంకిత భావంతో పనిచేసి పార్టీ బలోపేతానికి కషి చేస్తామని తెలిపారు.

ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి నాయకులు కావ్యకృష్ణారెడ్డి

కమ్యూనిటీ హాల్ నిర్మిస్తా

ప్రజాశక్తి-కావలి

తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత అరుంధతీయులకు కమ్యూనిటీ హాల్ నిర్మిస్తానని కావలి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి దగ్గుమాటి (కావ్య) కృష్ణారెడ్డి తెలిపారు.గురువారం పట్టణంలోని అరుంధతీయ పాలెం నుంచి పెద్ద ఎత్తున మహిళలు విచ్చేసి ఆయనను ఆశీర్వదించారు. తప్పెట్లు మోతల మధ్య అరుంధతీయపాలెం నుంచి ముసునూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం తమ అభిమాన నేత కృష్ణారెడ్డిని కలసి శు భాకాంక్షలు తెలిపారు. కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కృష్ణారెడ్డి పై పూలు జల్లుతూ తమ ఆనందాన్నివ్యక్తం చేశారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ అరుంధతీయుల ఆరాధ్య దైవం మాతమ్మఅంటే ఇష్టమని, ఇటీవల ఉత్సవానికి వచ్చి అమ్మను దర్శించుకోవడం జరిగిందన్నారు. బాబు జగ్జీవన్ రామ్ స్మృతి వనానికి కషి చేస్తానన్నారు. నేను కూడా పేదరికం నుంచి వచ్చిన వాడినని, ప్రజల కష్టాలు తెలిసినవాడినని, ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని, మిమ్మల్ని నా గుండెల్లో ఉంచుకుంటానని అన్నారు.కార్యక్రమంలో బొమ్మా రామారావు, బొమ్మా జానకి, పులి శ్రీను, పులి జయంతి, దావులూరి తిరుపతమ్మ, బినేడి వసంత కుమార్, కత్తి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

పెండింగ్‌లోని బకాయిలను విడుదల చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పెండింగ్‌లోని విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ బస్టాండ్ నుంచి ఆర్‌డిఒ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయం డిప్యూటీ తహశీల్దార్ సంధ్యాకు విద్యార్థులు వినతి పత్రం అందజేశారు. ఎస్‌ఎఫ్‌ఐ అధ్యక్ష కార్యదర్శులు, ఖాదర్ బాషా, చక్రీలు మాట్లాడుతూ ప్రయివేట్ కళాశాలలో చదువుకుంటున్న , విద్యార్థి, విద్యార్థినులకు ఇంతవరకు జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయలేదన్నారు. దాని ఫలితంగా ప్రయివేట్ విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థులను కళాశాలకు రావద్దని హుకుం జారీ చేస్తున్నారన్నారు. మీరు మాకు చెల్లించాల్సిన ఫీజులు అప్పులు చేసైనా కట్టాలని ప్రభుత్వం ఇచ్చే ఫీజులతో మాకు సంబంధం లేదని బెదిరిస్తున్నారన్నారు. మీరు 4.5 రోజులలో ఫీజులు చెల్లించకుంటే పరీక్షలకు అనుమతించమని , మీకు హాల్ టికెట్స్ కూడా ఇవ్వమని,డ్రాప్ ఔటర్స్‌గా చూపిస్తామని విద్యార్థులను భయపెడుతున్నారన్నారు. జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, నమ్ముకొని పేద, మధ్యతరగతి విద్యార్థిని విద్యార్థులు కళాశాలలో చేరి విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ప్రభుత్వం నిధులను విడుదల చేయక పోవడం వల్ల విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎంతో ఆవేదన చెందుతున్నారు. ఇకనైనా ప్రభుత్వం విద్యా దీవెన, వసతి దీవెన, బకాయలు వెంటనే విడుదల చేసి వారిని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

చలో కడపకు తరలిన ఎంఆర్‌పిఎస్ నాయకులు

ప్రజాశక్తి-ఉదయగిరి

భారీ సంఖ్యలో ఏపీ ఎంఆర్‌పిఎస్ ఉదయగిరి నియోజకవర్గ మాదిగ ఉపకుల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గురువారం స్థానిక గండిపాలెం రోడ్ పెట్రోల్ బంక్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ఏపీ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు నల్లిపోగు ప్రసాద్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఏపీ ఎమ్మార్పీఎస్ మాదిగ మాదిగ ఉపకులాలు కార్యకర్తలు ర్యాలీగా బస్టాండ్ సెంటర్ వరకు బయలుదేరి భారీ సంఖ్యలో వాహనాలతో చలో కడపకు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ ఉపకులాల రాజకీయ సమన్యాయ మహాసభ ను మండల మాదిగలు ఉప కులాలు అధిక సంఖ్యలో పాల్గొని జరుగు సభను విజయవంతం చేయుటకు బయలుదేరామన్నారు. మాదిగ ఉప కులాలకు వారి జనాభా దామాషా ప్రకారం రాజకీయ అవకాశాలు కల్పించాలన్నారు. రాష్ట్రంలో ఎస్‌సి రిజర్వేషన్ ప్రకారం 29 స్థానాలు ఉంటే ఇప్పటివరకు అన్ని రాజకీయ పార్టీలు మాదిగలకు అన్యాయం చేస్తూ మాలో సోదర భావమైన మాలలకు అధిక భాగంలో సీట్లు కేటాయించడం లో మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్రంలో 14 ఎంపీ స్థానాలు 29 అసెంబ్లీ స్థానాలు ఉంటే ఇప్పటివరకు మాదిగలకు సముచిత స్థానం కల్పించడం లో పూర్తిగా విఫలమైందన్నారు. ఆ బాధ మాదిగలను మరింతగా వేధిస్తుందన్నారు. ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీ లో సామాజిక న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎవరైతే మాదిగలకు సముచిత స్థానంతో పాటు సీట్లు కల్పించి న్యాయం చేస్తారో వారికి మాదిగల మద్దతు ఉంటుందన్నారు. మాదిగలకు జరుగుతున్న అన్యాయాలపై వివరించేందుకు ఈ భారీ బహిరంగ సభకు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నుంచి ప్రతి మాదిగ బిడ్డలు మేధావులు ఉప కులాలు అధిక సంఖ్యలో పాల్గొంటున్నామన్నారు. కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు ఆర్ రోశయ్య, మండల అధ్యక్షులు. నాగేళ్ల మనీష్, నల్లిపొగు సోమయ్య, గడ్డం వెంకటయ్య, కొమ్మూరి కిషోర్, జి. కన్నయ్య, ఇ.బాబు, పాల్గొన్నారు.

ఆత్మకూరు తహశీల్దారుగా శివ నాగిరెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నూతన తహశీల్దార్‌గా ఎస్ శివ నాగిరెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల నేపథ్యంలో భాగంగా గురజాల ఆర్‌డిఒ కార్యాలయంలో డిఇఒగా విధులు నిర్వహిస్తూ ఆత్మకూరు తహశీల్దారుగా బదిలీ అయ్యారు. కార్యాల సిబ్బందిని పరిచయం చేసుకున్నారు.

రైతులపై ప్రభుత్వ నిర్లక్ష్యం

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలంలోని రైతుల పట్ల నిర్లక్ష్యం వహించడం సరికాదని బోగోలు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులకు తొమ్మిది గంటల పాటు విద్యుత్ అందిస్తామని మాట ఇచ్చిన ప్రభుత్వం గురువారం బోగోలు మండలానికి 7 గంటల పాటు మాత్రమే విద్యుత్ అందించడం ఎంతవరకు సమంజసం అన్నారు. అసలే మండలంలో సోమశిల నీరు పంటలకు సరిపడా నీళ్ల లేక బోర్లపై ఆధారపడి రైతులు పంటలు నాటుకుంటే 9 గంటల పాటు విద్యుత్ అందించకపోవడం దారుణమన్నారు. దీనిపై విద్యుత్ అధికారితో మాట్లాడితే ఉన్నత అధికారుల ఆదేశాల మేరకే విద్యుత్ 7 గంటల ఇచ్చావని సమాధానం చెప్పారన్నారు. ఇలాగే చేస్తే బోగోలోని పంటలు వేసిన రైతులు తీవ్ర నష్టం కలుగుతుం దన్నారు.దీనిపై ఉన్నతాధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో రైతుల కోసం తెలుగుదేశం పార్టీ నిరసన కార్యక్రమం చేపడుతుందని తెలిపారు.

ధనుంజయ రెడ్డి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-బిట్రగుంట



బోగోలు మండలం, కోవూరుపల్లికి చెందిన బోగోలు తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు ఇందూపూరు ధనుంజయ రెడ్డి కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి ఇటీవల మృతిచెందిన విషయం విధితమే. వారి ఉత్తర క్రియల కార్యక్రమానికి కావలి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి కావ్య కృష్ణారెడ్డి గురువారం పాల్గొని నివాళులు అర్పించారు. కోవూరుపల్లి లోని వారి నివాసంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో బోగోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, కార్యదర్శి ఎల్.సుధీర్ బాబు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు రఘురామ నాయుడు, మాధవ రావు, తిరుపతిరెడ్డి, నాటకరాణి రంగయ్య, నాటకరాణి భాస్కర్, ఇందుపురు రాము, నేతి వెంకట పిచ్చయ్య, మర్రిబోయిన శ్రీవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపిడిఒ

జల జీవన్ మిషన్ పథకంపై సమీక్ష

ప్రజాశక్తి-కొడవలూరు

జల జీవన్ మిషన్ పథకంపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీఓ ప్రద్యుమ్న కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలజీవన్ మిషన్ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామ జల సంఘాల అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి 11 మంది సభ్యులతో గ్రామ జల సంఘ కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కమిటీలో ఇంజనీరింగ్ సహాయకులు పంచాయతీ కార్యదర్శి కన్వీనర్‌లుగా ఉంటారన్నారు. ఆ ప్రాంతంలో పొదుపు సభ్యులు 9 మంది సభ్యులుగా ఉంటారన్నారు.ఈ కమిటీలు జల జీవన మిషన్ నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ త్వరితగతను పూర్తి చేయాల్సి ఉందన్నారు స్వచ్ఛ మంచినీటి గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యంగా ఉందన్నారు. ఈ పనులను నిర్వహణకు 15 జల సంఘాలను గ్రామస్థాయిలో ఏర్పాటు చేశారని మీరు చేసే పనులను మండస్థాయిలో చర్చించారని తెలిపారు. జిల్లా కమిటీ జిల్లా స్థాయిలో కింది స్థాయిలో జరిగిన పనులను సమీక్షిస్తారని తెలిపారు.అదే విధంగా ఈ కమిటీలకు జాయింట్ ఖాతాలను ఏర్పాటు చేసి పనులను ప్రారంభిస్తారని తెలిపారు.కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి డేవిడ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ రమేష్, ఎపిఎం రుక్మిణీ, పొదుపు సంఘ సభ్యులు, సీసీలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌డిఒ మధులత

ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పరిశీలన

ప్రజాశక్తి-సంగం

స్థానిక సచివాలయంలో జరుగుతున్న జగనన్న ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆర్‌డిఒ మధులత పరిశీలించారు.రిజిస్ట్రేషన్ జరుగు తున్న తీరు గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం పల్లిపాలెం గ్రామంలో ఇటీవల శ్లాబ్ పెచ్చులూడిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. పోలింగ్ కేంద్రాన్ని పక్కనే ఉన్న అంగన్వాడీ కేంద్రం లోకి మార్చే ఏర్పాటు చేస్తామని తెలిపారు.అదేవిధంగా తహశీల్దార్ రమాదేవి స్థానిక జెడ్‌పి హై స్కూల్‌లో పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో వసతులను పరిశీలించారు.కార్యక్ర మంలో ఆర్ఐ రాజ నారాయణ, విఆర్‌ఒలు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌డిఒ రఘురామయ్య

హైస్కూల్లో రికార్డులు పరిశీలన

ప్రజాశక్తి-సంగం

స్థానిక జెడ్‌పి హైస్కూల్‌ను డిప్యూటీ డిఇఒ రఘురామయ్య వార్షిక తనిఖీలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో రికార్డులు పరిశీలించి.. విద్యార్థుల విద్యా బోధన తీరు గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయులతో రివ్యూ సమావేశం నిర్వహించారు.రాబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు 100 శాతం ఫలితాలు సాధించేలా గట్టిగా కృషి చేయాలని సూచించారు. కార్యక్ర మంలో ఎంఇఒలు జానకీ రామ్ , మల్లయ్య, హెడ్మాస్టర్ బుజ్జయ్య , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు లక్కీడ్రా బహుమతులు

ప్రజాశక్తి-ఉదయగిరి

స్థానిక ఆర్‌టిసి డిపోలో గిఫ్ట్ స్కీం ద్వారా గురువారం లక్కీ డ్రా కార్యక్రమం డిపో మేనేజర్ ఎం.శ్రీనివాసరావు నిర్వహించారు. గురువారం ఉదయగిరి నుంచి సీతారాంపురం రూట్ లో ప్రయాణించే ప్రయాణికులకు కొనుగోలు చేసే టికెట్ ద్వారా ఈ స్కీములో పాల్గొనే అవకాశం కల్పించామని తెలిపారు. అందులో భాగంగా ఈ బస్సులలో ఏర్పాటు చేసిన గిఫ్ట్ బాక్స్‌లను డిపో మేనేజర్ ఎం. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డ్రా తీయగా మొదటి, ద్వితీయ బహుమతులు ఝాన్సీ రాణి, సురేష్ లకు లభించడంతో వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది డ్రైవర్ కండక్టర్లు పాల్గొన్నారు.

వెలుగు కార్యాలయంలో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి-ఉదయగిరి

స్థానిక ఎంపిడిఒ కార్యాలయం సమీపంలోని పాత వెలుగు కార్యాలయంలో గురువారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో పలు సామగ్రి దగ్ధమైనట్లు అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో పొదుపు మహిళలకు సంబంధించిన కుట్టు మిషన్లు, పలు ఆట వస్తువులు దగ్ధమైనట్లు గుర్తించారు.

ఘనంగా డాక్టర్ జాకీర్ హుస్సేన్ జయంతి

ప్రజాశక్తి-కోవూరు

ఆవాజ్ మండల కమిటీ ఆధ్వర్యంలో వెంకటేశ్వరపురం బ్రిడ్జి కింద ఉన్నటువంటి డాక్టర్ జాకీర్ హుస్సేన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. కోవూరు ఆవాజ్ మం డల అధ్యక్షుడు ఎస్‌కె జాన్ బాషా మాట్లా డుతూ భారత దేశం నా ఇల్లు అంటూ స్వాతంత్రం కోసం గాంధీ తో కలిసి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నటువంటి గొప్ప విద్యావేత్త ఆయన సొంత ఆస్తి భారతదేశం కోసం భారతదేశ ప్రజల కోసం త్యాగం చేసినటువంటి ఒక గొప్ప నాయకుడు భారతరత్న డాక్టర్ జాకీర్ హుస్సేన్ అని అన్నారు.కార్యక్రమంలో సర్దార్ మహమ్మద్, అఫ్రోజ్, బేల్దారి మేస్త్రి బాబు, ఎస్‌కె కాలేషా, షఫీ, మహబూబ్ బాషా, ఖాదర్ భాషా, మండల నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐ నాగభూషణం

ప్రజలతో మమేకమవుతాం

ప్రజాశక్తి-దగదర్తి

ఎస్‌పి తిరుమలేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు త్వరలో జరగబోయే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా ప్రజలతో మమేకమవు తామని బిట్రగుంట సిఐ నాగభూషణం తెలిపారు. తురిమెర్ల, శ్రీరామపురం, తదితర గ్రామాలలో ప్రజలను కలిసి గ్రామంలో రాజకీయంగా ఉన్న సమస్యలు వ్యక్తుల మధ్య విభేదాలు సమస్యలు సృష్టించే వ్యక్తుల గురించి ఆరా తీశారు. దగదర్తి పోలీస్ స్టేషన్లో ఎస్ఐ మరిడి నాయుడుతో కలిసి మాట్లాడుతూ దగదర్తి మండలంలో పోలీసు రికార్డుల ప్రకారం తురిమెర్ల, కాట్రాయపాడు, సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించామన్నారు. ఆయా గ్రామాలలో సమస్యలు సృష్టించే పాత నేరస్తుల, సస్పెక్ట్ షీట్, రౌడీషీట్ కలిగిన వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచుతామన్నారు గ్రామాలలో బెల్ట్ షాపుల నిరోధానికి నిరంతరం కషి చేస్తున్నామన్నారు. రాజకీయ పార్టీల నాయకులు ఓట్ల విషయమై ప్రజలను బెదిరించరాదని ఈ విషయంలో ఫిర్యాదు అందితే వారు ఎంతటి వారైనా విడిచి పెట్టే ప్రసక్తే లేదన్నారు.

మహారాజశ్రీ నెల్లూరు 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
O.S.No. 89 / 2018

2. వొమిన చిన్న ఈశ్వరయ్య
మరియు ఇతరులు - వాదులు
Vs
2. కోడూరు రమణా రెడ్డి
మరియు ఇతరులు - ప్రతివాదులు

నోటీసు

To,
D71. **తూమాటి శశిధర్ రెడ్డి,** S/o లేట్ **తూమాటి సుధాకర్ రెడ్డి,** R/o బట్టేపాడు గ్రామం, ఆత్మకూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
D72. **తూమాటి కామాక్షి,** D/o లేట్ **తూమాటి సుధాకర్ రెడ్డి,** R/o బట్టేపాడు గ్రామం, ఆత్మకూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై తెలిపిన వాదులు మీ మరియు ఇతరుల మీద పై నెంబరు కేసును పై వారి కోర్టులో దాఖలు చేసియున్నారు. సదరు కేసు మీ నోటీసుకు గాను **తే16-02-2024** దికి వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు **ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా కానీ వకీలు ద్వారా కానీ పై వారికోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

యస్.శ్రీనివాసమూర్తి, బి.ఎ., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In The Court of the III Addl. District Judge : Nellore
E.P. No. 100 / 2017
Arbitration Case No.872/2014

M/s. Shriram City Union Finance Ltd., Rep.by its GPA Holder, Nellore. - Award-Holder
Vs
1. Guvvaji Ramesh Naidu
2. Guvvaji Seshulu
3. Agasyaraju Anantha Venkata Sudhakar Rao - J.Drs

వేలం ప్రకటన

పై నెంబరున అవార్డు హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు 1వ జె.డి.ఆర్. తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తే22-02-2024**దిన **ఉదయం 10.30 గంటల** నుండి **సాయంత్రం 5 గంటల** లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాట దారులు ఎవ్వరైనా వేలంపాటలో పాల్గొని పాటపాడుకొనవచ్చును.

SCHEDULE

SPSR Nellore District, Nellore Registration District, Nellore Sub-District, Nellore Municipal Corporation Area, Nellore Bit-2 Village, S.No.1288/1, presently Haranatha puram, Ward No.16/3, D.No.1603, Site an extent of 26 ankanams or 208 Sq. Yards, in that 5 ankanams or 360 sq.feet RCC building along with doors, door frames, windows, almerahs, with HSC No.24955 electrical motor with all easementary rights, bounded on **East:** Raod, **West:** Surveypalli Kalava Katta, **North:** Vadamala Polamma's house, **South:** Ganta Lakshmi Narasaiah's house.

DHR Value of Rs.15,00,000/-
Field Assistant Value of Rs.56,00,000/-
Market Value of Rs.24,17,600/-

వి.జయరామారావు, బి.ఎ., బి.ఎల్.,
అవార్డు హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

పోలింగ్ ప్రక్రియపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు :త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై ఎన్నికల అధికారులు పూర్తి అవగాహన కలిగి సమర్ధవంతంగా పోలింగ్ విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు రెండు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న అధికారులు

కలెక్టర్ మాట్లాడుతూ పొరపాటు జరిగిన తర్వాత సరిదిద్దు కోవడం కంటే ముందుగానే పూర్తిగా అర్థం చేసుకొని పొరపాట్లను జరగకుండా చూడడమే ఎన్నికల పోలింగ్ విధుల్లో అతి ప్రధానమైన బాధ్యతగా కలెక్టర్ చెప్పారు. రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగిం చుకునేలా లోటుపాట్లు లేకుండా పోలింగ్ విధులకు సిద్ధం కావాలని ఎన్నికల అధికారులకు సూచించారు. ఈవీఎంల సీలింగ్ నుంచి మాక్ పోలింగ్ వరకు గత ఎన్నికల కంటే ఇప్పుడు చాలా మార్పులు వచ్చాయని, వీటిని క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలన్నారు. నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్లు సరైన అవగాహన కలిగి ఉంటే కిందిస్థాయి ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు సక్రమంగా అవగాహన కల్పించ గలుగుతారని, లేకుంటే పూర్తిస్థాయిలో పోలింగ్ విధుల పట్ల అవగాహన కల్పించలేరన్నారు. దీన్ని దష్టిలో పెట్టుకుని మాస్టర్ ట్రైనర్లు పూర్తిగా పోలింగ్ విధులను అర్థం చేసుకుని కిందిస్థాయి సిబ్బందికి తర్ఫీదు ఇవ్వాలన్నారు. అందరూ కూడా భారత ఎన్నికల సంఘం అందించిన హ్యాండ్ బుక్ ను తప్పనిసరిగా చదివి అర్థం చేసుకోవాలన్నారు. ప్రతి ఎన్నిక కూడా కొత్తగానే ఉంటుందని భావించి పోలింగ్ ప్రక్రియను సజావుగా,ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు సిద్ధం కావాలన్నారు. అనంతరం ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి, నుడావిసి బాపిరెడ్డి పోలింగ్ విధులు, ఈవీఎంల పనితీరు, వినియోగం, వివి ప్యాట్లు, కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్ల పరిశీలన, బ్యాలెట్ యూనిట్ లో అభ్యర్థుల పేర్లకు ఎదురుగా ఓటరు నొక్కే బ్లూ బటన్లు ముందస్తు పరిశీలన మొదలైన పోలింగ్ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి ప్రక్రియ ముగిసిన అనంతరం ఈవీఎంలు అప్పగించాల్సిన రిసెప్షన్ సెంటర్ వరకు చేపట్టాల్సిన ప్రతి అంశాన్ని క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్వో లవన్న, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు వికాస్, విద్యాధరి, మధులత, మలోల, శీనా నాయక్, ప్రేమ్ కుమార్, నోడల్ అధికారులు కన్నమ నాయుడు, సాంబ శివారెడ్డి, చందర్, సుస్మిత, సదారావు, తిరుపతయ్య ఉన్నారు.

డెత్ క్లెయిమ్స్ నిర్వహణలో ఇబ్బందులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పక్కాగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్ కుమార్ మీనా ఆదేశా లు జారీ చేసిన విషయం తెలి సిందే. ఈ మేరకు ఓటరు జాబి తాలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, రాజకీయ పార్టీల నేతలు సమర్పించిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను క్షుణ్ణంగా పరిశీలించి పక్కాగా చేపట్టాలని ఎన్నికతల కమిషన్ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఓటరు జాబితా నుంచి మతుల పేర్లను తొ లగించాలంటే ఒక్కో క్లెయిమ్‌కు నాలుగు అప్లికేషన్లను భర్తీ చేయాలి. ఈ నాలుగు అప్లికేష న్లను ప్రభుత్వం సరఫరా చేయాలి. అయితే ప్రభుత్వం ఈ ఫారా లను సరఫరా చేయకపో వడంతో విలేజ్ రెవ న్యూ ఆఫీ సర్లు తమ సొంత నిధులను వెచ్చిం చాల్సిన పరిస్థితి ఏర్పడింది. త

ఓటరు జాబితా నుంచి ఒక మతుని పేరును తొలగించేం దుకు ప్రొసీడింగ్, 14 నోటీస్, 13 నోటీస్, కుటుంబ సభ్యు లు, బంధువుల స్టేట్మెం ట్ (నా లుగు అప్లికేషన్లు) జత చేయా లి. ప్రభు త్వం నుంచి సరఫరా లేకపోవడంతో వాటి కోసం అ య్యే ఖర్చు విఆర్‌ఓలు భరిం చాల్సి వస్తోంది. దీంతో విఆ ర్‌ఓలు ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలతో ఓట రు జాబితా నుంచి మతుల పేర్లు తొలగింపు ప్రక్రియ విఆర్‌ఒల చావుకొచ్చినట్లయింది.

సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు :ఉమ్మడి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఆరోగ్య కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరుతూ ఎపిఎన్ జీ జీ ఓస్ అసోసియేషన్ నాయకులు డిఎంఅండ్‌హెచ్‌ఒ డాక్టరు ఎం.౽ ఎంచలయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆరోగ్య కార్యకర్తల సమస్యల పై ఏ ఎన్ ఎమ్స్ హెచ్ వీ ,పీ హెచ్ ఎన్ అసోసియేషన్ అధ్యక్షులు ఈ కరుణమ్మ మాట్లాడారు. జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు,కోశాధికారి బండా రుపల్లి వెంకటేశ్వర్లు, సహాధ్యక్షులు నందిమండలం ఆంజనేయ వర్మ,మహిళా చైర్ పర్సన్ యు చిన్నమ్మ,బుచ్చి అధ్యక్షులు విజయలక్ష్మి,కోవూరు కార్యదర్శి యు.కోటేశ్వరరావు,నెల్లూరు నగర ఉపాధ్యక్షులు షంషుద్దీన్,అనిత, కోటేశ్వరమ్మ, నారాయణమ్మ, హైమావతి, ఉమ, రాధాకుమారి, నాయుడుపేట ఉపాధ్యక్షులు ఆర్‌కె మంజుల,మొదలగువారు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి -ఉలవపాడు : మండలంలోని కరేడు పంచాయతీలో గురువారం పలు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను తహశీల్దార్ కె రవిబాబు పరిశీలించారు. ఆయన పాఠ శాలలో హాజరు, రికార్డులను పరిశీలించారు. అంగన్‌వాడీ సెంటర్లో పిల్లలతో మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శి చక్రవర్తి, విఆర్‌ఒలు, రామాంజనేయులు పాల్గొన్నారు.

లే అవుట్ ఏర్పాటులో నిబంధనలు ఉల్లంఘన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ లే అవుట్ వల్ల గ్రామ పంచా యతీలకు భారీ నష్టం వాటిల్లుతోంది. ఇటీవల మండలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతోంది. ప్లాట్ల ఈ క్రమంలో యథేచ్ఛగా అక్రమ లే అవుట్లు వెలుస్తున్నాయి. సౌత్ ఆములూ రు పంచాయతీ పరిధిలో ఓ అ క్రమ వెంచర్ వెలిసింది. ఓ రియ ల్ ఎస్టేట్ వ్యాపారి ఎల్.పి.ఎం 501లో 2.17 ఎకరాల్లో, ఎల్.పి.ఎం 507లోని 2.41 ఎక రాలలో లే అవుట్ నిర్మించారు.

నిబంధనల ప్రకారం వ్య వసాయ భూమిని ఇతర అవసరాలకు అనుగుణంగా మార్పు చేయాలంటే ముందస్తు అనుమతి అవసరం. అనుమతి పొందిన తర్వాతే వ్యవసాయ భూమిని మార్పు చేయాలి.వెం చర్లో 10 శాతం భూమిని ప్రజో పయోగాల నిమిత్తం వదిలేస్తూ పంచాయతీ కి రిజిస్ట్రేషన్ చేయాలి. ఇవేమీ పాటించకకుండా వెంచర్ ఏర్పాటు చేయడం గమనార్హం. ఇప్పటికైనా సంబం ధిత శాఖల ఉన్నతాధి కారులు జోక్యం చేసుకొని ఈ అక్రమ లే అవుట్ విషయంపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చిన్నారి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు : తమ సంతోషాన్ని ఇతరులతో పంచుకోవడం అనే లక్షణం చాలా గొప్పది. ఈ నేపథ్యంలో దండే ఆరాధ్య గురువారం తన జన్మదినాన్ని కోవూరు రోడ్డు లో గల మానసిక వికలాంగ పిల్లలతో కలిసి జరుపుకుంది. భోజనాలు ఏర్పాటు చేయడంతో పాటూ, అవసరమైన సరుకులను అందించి, ఇవ్వడంలోనే ఆనందం ఉందనే విషయాన్ని గుర్తు చేసింది ఆరాధ్య. చిన్నప్పటి నుండే ఆచిన్నారికి ఈ లక్షణాన్ని అలవాటు చేసిన తల్లిదండ్రులు దండే రమేష్, మంజుషలను పలువురు అభినందించారు. కుటుంబ సభ్యులు తాత గంట వెంకట రావు , కె హరిబాబు పాల్గొన్నారు.

విస్తృత ప్రచారం చేపట్టాలి

ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

ప్రచారకర్తలు విస్తతంగా ప్రజల్లోకి వెళ్లి ప్రచారం నిర్వహించాలని.. ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తేవాలని, గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీ లకు మద్దతుగా ప్రచారం చేసేందుకు ప్రచారకర్తల నియమిం చుకునేందుకు గురువారం రూరల్ ఎంఎల్ఎ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు అతిత్వరలో రాబోతున్నా యన్నారు. ఏక్షణంలో అయినా ఎన్నికల నోటిఫికేషన్ రాబోతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రచార కర్తలు విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లి ఎక్కడికక్కడ ఆత్మీయ సమావేశాలు నిర్వహించి ప్రజలతో మమేకం కావాలన్నారు.లోటుపాట్లును తన దృష్టికి తేవాలన్నారు. టిడిపి, జనసేన పార్టీలకు మద్దతుగా ప్రచారం చేసేందుకు ప్రచారకర్తలుగా ఉంటామని ముందుకు వస్తున్నారని, వారందరికీ కూడా ఎక్కడికక్కడ బాధ్యతలు అప్పగిస్తామన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, కిలారి వెంకటస్వామి నాయుడు, షంషుద్దీన్, సాబీర్ ఖాన్, శైలేంద్ర బాబు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

గెలుపే లక్ష్యంగా అడుగులు..

గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సతీమణి కోటంరెడ్డి సుజితమ్మ, కుమార్తెలు హైందవి, వైష్ణవి ముందుకు సాగుతున్నారు. 22వ డివిజన్ బివి నగర్‌లో గురువారం వారు ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని ఆదరించాలని, చంద్రబాబు నాయుడుకు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు.